శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:46 సూర్యాస్తమయం - సా. 6:14 తిథిజి తదియ రా. 11:55 వరకు తరువాత చవితి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం ఉత్తర ఫల్గుని(ఉత్తర) రా. 1:36ం వరకు తరువాత హస్త యోగం సుకర్మ ఉ. 7:30 వరకు కరణం వనిజ ఉ. 10:50 వరకు విష్టి రా. 11:55 వరకు వర్జ్యం ఉ. 7:06 నుండి ఉ. 8:52 వరకు దుర్ముహూర్తం ఉ. 8:18 నుండి ఉ. 9:03 వరకు రాహుకాలం ఉ. 9:38 నుండి ఉ. 11:04 వరకు యమగండం మ. 1:56 నుండి మ. 3:22 వరకు గుళికాకాలం ఉ. 6:46 నుండి ఉ. 8:12 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:10 నుండి తె. 5:58 వరకు అమృత ఘడియలు సా. 5:41 నుండి రా. 7:27 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:53 వరకు

e-paper

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

శనివారం | 15-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com


క్షమాపణ చెబితే సరిపోతుందా?.. హీరోయిన్ అనన్య నాగళ్ల ఫైర్



సినీ కబుర్లు



## నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం..

- సంగారెడ్డి జిల్లా నేతలతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశం
- కాంగ్రెస్ పాలనలో సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల పనులు నిలిచిపోయాయ్

3

## ఏడాదిలోనే ఛీ కొట్టించుకున్న కాంగ్రెస్..

- టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎంపీ ఈటల కీలక వ్యాఖ్యలు
- 27వ తేదీ వరకు బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపు
- తెలంగాణ ఉద్యమంలో సుష్మా స్వరాజ్ పాత్రను ఈటల రాజేందర్ ప్రశంస
- 317 జీఓ వ్యతిరేకంగా బీజేపీ పోరాడిందని గుర్తింపు



3



# ట్రంప్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది



- వైట్‌హౌస్‌లో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భేటీ
- భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
- సుంకాలు, వలసల అంశాలపై కీలక చర్చలు
- భారతదేశానికి ఎఫ్-35 యుద్ధ విమానాలు విక్రయిస్తామని ట్రంప్ ప్రకటన
- భారతదేశానికి ఆయిల్, గ్యాస్ వనరులు అందుబాటులో ఉంచుతామని హామీ
- ట్రంప్ మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మోదీ అభినందనలు
- భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేస్తామని ఇద్దరు నేతల హామీ



**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఇద్దరు నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా కలిసి ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. అలాగే, సుంకాలు, వలసలు, ఇరుదేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా చర్చించారు.**

**ఈ-కబురు,వాషింగ్టన్**

ఫిబ్రవరి 14 : ఈ సందర్భంగా ఇద్దరు దేశాధినేతలు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న ఇరు దేశాధినేతలు. మిమ్మల్ని చాలా మిస్సయ్యా అంటూ మోదీతో వ్యాఖ్యానించిన ట్రంప్. నాకు కూడా మిమ్మల్ని చూడటం ఆనందంగా ఉందని బదులిచ్చారు ప్రధాని మోదీ. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత వైట్‌హౌస్‌లో ప్రధాని మోదీ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం ఇరువురు నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో ట్రంప్ మాట్లాడుతూ..'భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వకారణం. మోదీ నాకు మంచి మిత్రుడు. రానున్న నాలుగేళ్లు మా స్నేహాన్ని కొనసాగిస్తాం. దేశాలుగా భారత్, అమెరికా కలిసి ఉండటం చాలా ముఖ్యం. (మిగతా 2 వ పేజీలో)



# నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలి

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

- స్థల సేకరణ.. అనుమతులపై సీనియర్ అధికారులు దృష్టి సారించాలి
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వేగవంతం
- మార్చి 20 నుంచి కొడంగల్, మధిర, హుజూర్‌నగర్‌లో పనులు ప్రారంభం
- భూ సేకరణ, అనుమతులపై జిల్లా అధికారులు సమీక్షించాలి
- స్కూళ్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాల ఎంపికపై సీఎం సూచనలు
- ప్రతి రెండు రోజులకు భూ సేకరణపై సమీక్ష, పది రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయ నిర్మాణాలు విశ్వవిద్యాలయ స్థాయిలో ఉండాలి
- యూనివర్సిటీ ప్రాంగణంలోని పురాతన కట్టడాల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి
- కలెక్టర్లు క్షేత్ర స్థాయి పరిశీలనలు చేపట్టాలి



**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.**

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. కొడంగల్, మధిర, హుజూర్ నగర్ ల్లోని స్కూళ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, (మిగతా 2 వ పేజీలో)



2

# గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్‌గా నిలపాలి

- నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణలో కీలక వ్యాఖ్యలు
- రెండంకెల వృద్ధితో వ్యవసాయం - భూగర్భ జలాల పెరుగుదల
- హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగుకు నాబార్డ్ ప్రోత్సాహం

గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్‌గా నిలపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.



2

# పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్‌లు

- ఆర్‌టీఏ (నాన్-ఆఫీసియల్) కొత్త సభ్యులకు మంత్రి అభినందనలు
- కొత్తగా నియమితులైన సభ్యులతో మంత్రివర్యులు సమావేశం
- రవాణా శాఖ విధులు, భాధ్యతలపై సభ్యులకు వివరణ
- రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు జిల్లాల వారీగా నిర్వహణ
- యూనిసెఫ్ సహకారంతో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ప్రారంభం

# రాష్ట్రంలో మార్పు రాలే.. సీఎం మారిండు అంతే

- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో 10 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత
- ఆరు గ్యారంటీల అమల్లో విఫలమైందని రేవంత్ సర్కార్‌పై విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలను ఇంటర్నేషనల్ స్కూల్‌లుగా చేస్తామన్న హామీ అమలుకాలేదని ఆరోపణ
- రాష్ట్ర అభివృద్ధికి డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని కిషన్ రెడ్డి వ్యాఖ్య



2

# ఆదాయ..ఉపాధి వనరుగా పర్యాటకం..

## నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణ వేదికగా మార్చాలని సూచన

- పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఆలయాలు, పులుల అభయారణ్యాలకు ప్రత్యేక ప్రాధాన్యం - వసతుల మెరుగుదలపై సీఎం దృష్టి
- భువనగిరి కోట రోప్ వే పనులకు త్వరలో టెండర్లు పిలవనున్న ప్రభుత్వం
- పర్యాటక విధానానికి తుది రూపు - అనేక శాఖలతో సమన్వయం చేయాలని సీఎం సూచన
- అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు ప్రోత్సాహం - వైద్య పర్యాటకాన్ని మరింత సులభతరం చేయాలి
- పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెంచే ప్రయత్నం




**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సీఎం సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని... ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు,



జైన ఆలయాలు ఇలా ప్రతి ఒక్క పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని... ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులకు సీఎంకు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా భువనగిరి కోట రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రంప్‌తో కలిసి పనిచేయడం
# ఆనందంగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మేం ఎవర్నీ ఓడించాలనుకోవట్లేదు. మంచి చేయాలని చూస్తున్నాం. అమెరికా ప్రజల కోసం అద్భుతంగా పని చేశాం. అమెరికాలో గత పాలన మాకు అంతరాయం కలిగించింది. ప్రపంచంలో ఏ దేశానికీ లేని విధంగా మాకు ఆయిల్, గ్యాస్ వనరులు అందుబాటులో ఉన్నాయి. అవి భారత్‌కు కావాలి. భారత్‌కు ఎఫ్ 35 యుద్ధ విమానాలు విక్రయిస్తాం. ఈ ఏడాది భారత్‌కు మిలిటరీ ఉత్పత్తులు విక్రయాలను పెంచుతామన్నారు. ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ల జెట్లు అందులో భాగమని పేర్కొన్నారు. అలాగే, భారత్ కోసం మంచి వాణిజ్య విధానం రూపొందిస్తాం' అని ట్రంప్ చెప్పుకొచ్చారు.అనంతరం, ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఎన్నికల్లో విజయం సాధించినందుకు 140 కోట్ల భారతీయుల తరపున ట్రంప్‌నకు శుభాకాంక్షలు. వైట్‌హౌస్‌లో మళ్లీ ట్రంప్‌ను చూడటం ఆనందంగా ఉంది. మరో నాలుగేళ్లు ట్రంప్‌తో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. భారత్- అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తాం. అమెరికా ప్రయోజనాలే అత్యున్నతంగా ఉండేందుకు ట్రంప్ కృషి చేయడం సంతోషం. ట్రంప్‌లాగే నేను భారత్ ప్రయోజనాలు కాపాడటం గొప్ప అదృష్టం. మేం రెట్టింపు వేగంతో పని చేస్తాం. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తాం. ఇరు దేశాలు మరింత ఎత్తుకు ఎదగాలన్నదే మా ఆకాంక్ష. భారత్ ఎప్పుడూ శాంతి వైపే ఉంటుంది. శాంతి కోసం తీసుకునే చర్యలకు భారత్ మద్దతు ఉంటుంది. దేశానికి సేవ చేసేందుకు ప్రజలు తనకు మూడోసారి అవకాశమిచ్చారన్నారు' అని తెలిపారు.



## గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను
# లీడర్‌గా నిలపాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ చేసిన భట్టి ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటని..రాష్ట్ర స్థూల ఉత్పత్తి 15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5శాతంగా ఉందని.. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలుగా ఉందని తెలిపారు.అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నామన్నదే మెరుగైన ప్రయాణం అని భట్టి విక్రమార్క అభివర్ణించారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగుతుందని..భూగర్భ జల వనరులు పెరిగాయని, హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును నాబార్డు ప్రోత్సహించాలని కోరారు.రైతాంగానికి ఇచ్చే ఆర్థిక సహాయం గ్రామీణాభివృద్ధికి..దేశ వృద్ధికి తోడ్పతుందన్నారు. గత పది సంవత్సరాలు సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారని..ఐకేపీల ద్వారా ఆర్గానిక్ సాగును ప్రోత్సహించాలని, వ్యవసాయ పంపు సెట్లు క్రమంగా సోలార్ పవర్ పంపుసెట్లుగా మార్చేందుకు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతు రుణాల పట్ల బ్యాంకర్ల తీరు సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓ రైతు అప్పు తీర్చలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్‌ను తీసేస్తే.. మరి వేల కోట్లు తీసుకుని ఎగవేసిన వారిని మీరు ఏం చేస్తున్నారని ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

# పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్‌లు

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేసేందుకు నూతనంగా నియమితులైన ఆర్టీఏ నాన్ ఆఫీషియల్ సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. నూతనంగా నియమితులైన ఆర్టీఏ (నాన్ ఆఫీషియల్) సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. వారితో సమాచివాలయంలోని తన కార్యాలయం లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాప కం ఉంచుకునేలా పని చేయాలని సూచించా రు. రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలి..సంస్థకు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయా లకు భవనాలు కట్టాల్సి ఉందని.. 8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయిం చేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ (టి యాప్ ) ,ఆర్టీఏ ఎం వాలెట్ ,



నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ , నుండి మార్పు , ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు.గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నెల రోజుల పాటు అమలు చేస్తూ ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా , రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శిగా ఆర్టీఏ మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ , ఆర్టీఏ మెంబెర్స్ పాల్గొన్నారు.



## నిర్దేశిత సమయంలో నిర్మాణాలు
# పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 20వ తేదీన పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.మిగతా నియోజకవర్గాల్లో భూసేకరణ, అనుమతుల ప్రక్రియను ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన సీనియర్ అధికారులు చూడాలని సీఎం ఆదేశించారు.నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు అనువుగా ఉండే ప్రదేశాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఎంచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటన చేసి స్థలాల ఎంపికలో జాగ్రత్త వహించాలని సీఎం అన్నారు.భూసేకరణ, స్థలాల ఎంపిక ప్రతి రెండు రోజులకో కసారి సమీక్షించాలని,పది రోజుల్లోపే దీనిపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సీఎం ఆదేశించారు. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### నిర్మాణాలు యూనివర్సిటీ స్థాయిలో ఉండాలి

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర అవసరాల కోసం చేపట్టే నిర్మాణాలు యూనివర్సిటీల స్థాయిలోనే ఉండాలని... ఈ విషయంలో ఏమాత్రం రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గదులు, ల్యాబ్‌లు, ప్లేగ్రౌండ్, ఇతర నిర్మాణాలు చేపట్టాలని సీఎం అన్నారు.యూనివర్సిటీ నిర్మాణాలకు సంబంధించి నిధుల వ్యయానికి ప్రభుత్వం వెనుకాడదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని చారిత్రక, పురాతన కట్టడాలను పరిరక్షించాలని, వాటికి అవసరమైన మరమ్మతుల విషయంలో పురావస్తు శాఖ అధికారులతో చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. నిర్మాణ ఆకృతులకు సంబంధించి పలు మార్పులను ముఖ్యమంత్రి సూచించారు.సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఎంఆర్డీసీఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పి.గౌతమి, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ నరసింహారెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మార్పు రాలే..
# సీఎం మారిండు అంతే

**ఈ-కబురు,సంగారెడ్డి అర్బన్**

ఫిబ్రవరి 14 : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారాక మార్పు వస్తుందని ప్రజలు అనుకుంటే కేవలం ముఖ్యమంత్రి మాత్రమే తెలంగాణలో మారిన మార్పు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.శుక్రవారం సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఓటర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

### పది నెలల్లోనే వ్యతిరేకత

కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై కేవలం 10 నెలలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలు అని చెప్పి రేవంత్ సర్కార్ అధికారం చేపట్టి నేటికీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలను ఇంటర్నేషనల్ స్కూల్ గా చేస్తామన్న రేవంత్ కనీసం స్కూలు గోడలకు సున్నం కూడా వేయలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్ లను అందించడంలో గత పాలకులతో పాటు నేటి



కాంగ్రెస్ పాలకులు కూడా విఫలమయ్యారన్నారు.

నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతున్నా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. గత పది ఏండ్ల బీఆర్ఎస్ పాలన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చారని ధ్వజమెత్తారు. ఇకపోతే గత కేసీఆర్ హయాంలో తెలంగాణ అంటే కుటుంబ పాలనగా మారిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి చాలా ఉందన్నారు. లక్ష 40 వేల కోట్లతో తెలంగాణలో రహదారుల అభివృద్ధి, 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి కేంద్ర బీజేపీ సర్కార్ చేసిందన్నారు. కేసీఆర్, రేవంత్ ఇద్దరు కలిసి వస్తే బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో చూపిస్తానని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ వచ్చాక అరాచక పాలన ఎక్కువ అయిపోయిందని మండిపడ్డారు.

### రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్

సరైన నాయకుడిని ఎన్నుకుంటేనే ప్రజలు నిజమైన విజయం సాధిస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో డబ్బులు ఇంజన్ సర్కార్ రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీ.బీ.పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.



## ఏసిబికి చిక్కిన గచ్చిబౌలి
# ఏడిఈ సతీష్

- ట్రాన్స్ ఫార్మర్ మంజూరి కోసం రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : విద్యుత్ శాఖలో మరో అవినీతి తిమింగలం ఏసిబి అధికారులకు చిక్కింది. లంచాల రూపంలో ప్రజలను పట్టిపీడిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు తరచూ ఏసిబికి పట్టుబడుతున్నా తమ అవినీతి పోకడ మనడం లేదు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఓ అపార్టుమెంటుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసేందుకు 75వేల రూపాయల లంచం డిమాండ్ చేసి, అందులో 50వేల రూపాయలు తీసుకుంటుండగా గచ్చిబౌలి ఏడిఈ ఏసిబి అధికారులకు రెడహ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. శుక్రవారం మద్యాహ్నం ఏడిఈ కార్యాలయం మీద దాడులు చేసిన ఏసిబి అధికారులు లంచం తీసుకుంటుండగా సతీష్ ను పట్టుకున్నారు. గచ్చిబౌలిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఏసిబి అధికారుల కథనం ప్రకారం... టిజి ట్రాన్స్ కో సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో కొట్టె సతీష్(43) గచ్చిబౌలి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. కాగా డివిజన్ పరిధిలో ఈ మద్యే నిర్మాణం చేపట్టిన ఓ కొత్త అపార్టుమెంటు కోసం ట్రాన్స్ ఫార్మర్, సీటీ మీటర్ కోసం యజమాని దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ఫైలును ఏఈ అధికారి అప్రూవ్ చేసి ఏడిఈ సతీష్ వద్దకు పంపించాడు. కాగా ఏడిఈ సతీష్ సదరు ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేసేందుకు అపార్టుమెంటు యజమాని వద్ద 75వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడు. దీంతో భవన యజమాని మొదటి విడతలో 25వేల రూపాయలు ఏడిఈ సతీష్ కు ఇచ్చాడు. మిగిలిన 50వేల కోసం ఏడిఈ సతీష్ అపార్టుమెంటు యజమానిని ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనతో శుక్రవారం మద్యాహ్నం భవన యజమాని 50వేల రూపాయలను గచ్చిబౌలి ఏడిఈ కార్యాలయంలో ఏడిఈ సతీష్ కు ఇచ్చాడు.

యజమాని ఇచ్చిన డబ్బును ఏడిఈ సతీష్ తన టేబుల్ డ్రాయర్ లో పెట్టుకోగా. అక్కడే ఉన్న ఏసిపి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఏడిఈ సతీష్ ను పట్టుకున్నారు. ఏసిబి పరీక్షల్లో పాజిటీవ్ రావడంతో సతీష్ ను అరెస్టు చేసిన ఏసిబి అధికారులు నాంపల్లిలోని ఏసిబి కోర్టులో హాజరుపరిచారు. గతకొన్ని నెలల క్రితమే ఇదే గచ్చిబౌలి డివిజన్ లో ఓ ఏఈ, పక్కనే ఉన్న కొండాపూర్ డివిజన్ లో మరో ఏఈ సైతం లంచాలు తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడడం విశేషం.



## న్యూక్లియర్ రియాక్టర్‌పై పేలిన డ్రోన్..

**ఈ-కబురు,కీవ్**

ఫిబ్రవరి 14 : ఉక్రెయిన్‌లో చెర్నోబిల్ అణుప్రమాదం లాంటి మరో దుర్ఘటన తృటిలో తప్పింది. చెర్నోబిల్ అణువిద్యుత్ కేంద్రంలో ఉన్న రియాక్టర్ 4 రక్షణ కవచాన్ని డ్రోన్ ఢీకొట్టి పేలింది. శుక్రవారం(ఫిబ్రవరి14)న జరిగిన ఈ ఘటనను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ధృవీకరించారు. డ్రోన్‌లో పేలుడు పదార్థాలతో కూడిన భారీ వార్‌హెడ్ ఉన్నట్లు సమాచారం.ఇది ఉగ్రవాద చర్య అని ఈ దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు.రియాక్టర్ రక్షణ కవచాన్ని ఢీకొట్టి పేలిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది స్పందించారు.మంటలను ఆర్పివేశారు.అయితే ఈ ప్రమాదంలో రియాక్టర్ నుంచి రేడియేషన్ లీకవలేదని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఏఈఏ) తెలిపింది. రియాక్టర్ వద్ద రేడియేషన్ స్థాయిలు స్థిరంగా ఉన్నట్లు ప్రకటించింది.కాగా,1986 ఏప్రిల్ 26న చెర్నోబిల్ అణువిద్యుత్ కేంద్రంలోని అణు రియాక్టర్ పేలింది. ఈ ఘటన చరిత్రలోనే అతిపెద్ద అణు ప్రమాదంగా నిలిచిపోయింది. కాగా, మూడేళ్ల నుంచి జరుగుతున్న రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లోని అణు విద్యుత్ కేంద్రాల భద్రత ప్రమాదంలో పడింది.

# ఏడాదిలోనే ఛీ కొట్టించుకున్న కాంగ్రెస్..

### ఎంపీ ఈటల కీలక వ్యాఖ్యలు



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అంశంపై ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మాజీ మంత్రి, లోక్ సభలో బీజేపీ ప్రతిపక్ష నాయకురాలు, సుస్మాస్వరాజ్ జయంతి వేడుకలు శుక్రవారం బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సుష్మాస్వరాజ్ చిత్రపటానికి ఎంపీ ఈటల రాజేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఖమ్మం-వరంగల్-నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డిలు బీజేపీ తరఫున బరిలో ఉన్నారని చెప్పారు. ఇప్పటికే విస్తృత ప్రచారం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పరంగా అభ్యర్థిని నిలబెట్టలేక పోయిందన్నారు. కాంగ్రెస్ కూడా ఆయన మా అభ్యర్థి అని నిలిపే ప్రయత్నం చేయలేదు.. అని విమర్శించారు.టీచర్ల ట్రాన్స్ఫర్స్ సమయంలో 317 జీఓ వస్తే దానికి వ్యతిరేకంగా బరిగేసి కొట్లాడిన పార్టీ బీజేపీ అని స్పష్టంగా టీచర్లలో ఉందన్నారు. ఆనాడు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి టీచర్ల దుఃఖానికి కారణం అవుతున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. నాటి టీచర్ల బాధ ఇంకా కొనసాగుతుందని అన్నారు. అందుకే తమ అభ్యర్థికి ఓటు వేస్తే టీచర్లకు సంపూర్ణంగా అండగా పార్టీ ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్లు కూడా ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అమెరికా సైతం ఆంక్షలు విధించిన నేపథ్యంలో మన పిల్లలకు మనమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.. అందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇవ్వాలని.. నాణ్యమైన యువశక్తిని తయారుచేయాలని 2024-25 కేంద్ర బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్ల రూపాయలు బాజాప్తా పెట్టారని తెలిపారు.మోడీ ప్రభుత్వం మొదటి సారిగా ఈ ప్రయత్నం చేస్తుందని, నిరుద్యోగ సమస్య కంటే పెద్ద సమస్య లేదు అని భావిస్తున్నారని తెలిపారు. భారత అభివృద్ధిలో నిరుద్యోగులను భాగస్వామ్యం చేయకపోతే క్షమించరాని తప్పు అని భావించి ఈ పని చేస్తుందన్నారు.

### బీఆర్ఎస్ అబద్ధాలు కొత్త కాదు!

బీఆర్ఎస్ అబద్ధాలు మీకు నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని విమర్శించారు. ఇక, ఎంత ఇష్టపడి తెచ్చుకున్నారో ఒక ఏడాది కాలంలోనే అంత ఛీ కొట్టించుకుంటున్న పార్టీ కాంగ్రెస్ అని తీవ్ర విమర్శలు చేశారు. అనేక ప్రలోభాలకు, ఒత్తిళ్లకు గురిచేస్తారు.. అయినా స్వేచ్ఛగా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. పార్టీ నాయకులంతా 27 వరకు మన అభ్యర్థులను గెలిపించేందుకు పని చేయాలని పిలుపునిచ్చారు. టీయూటీఎఫ్ టీచర్ల సంఘం కూడా బీజేపీ అభ్యర్థులకి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటిస్తూ ఉత్తరం ఇచ్చిందనీ, ఉత్తరాన్ని మీడియాకు ఈటల చూపించారు.

### తెలంగాణ చిన్నమ్మ..

తెలంగాణ బిడ్డలారా మీకు బీజేపీ అండగా ఉంటుంది.. ఆత్మహత్యలు చేసుకోవద్దని కుటుంబాలను ఓదార్చిన నాయకురాలు సుష్మా స్వరాజ్ అని ఈటల కొనియాడారు. ఆమె ఉద్యమ సమయంలో తెలంగాణలో అనేక సభల్లో పాల్గొన్నారని, సిరిసిల్లతో పాటు అనేక మీటింగులకు వారితో కలిసి ప్రయాణం చేసి సభల్లో పాల్గొన్న చరిత్ర ఇప్పటికీ నా మదిలో ఉంది.. అని గుర్తుకు చేశారు. మీరు పార్లమెంటులో బిల్లు పెట్టండి మేము మద్దతు ఇస్తాం.. అని చెప్పిన నాయకురాలు ఆమె అని పేర్కొన్నారు. నాడు టీఆర్ఎస్‌కు ఎంపీలు ఇద్దరే అని, అయినప్పటికీ మేము మీకు అండగా ఉన్నామని ఆమె చెప్పారని వెల్లడించారు. బిల్లు పెట్టినప్పుడు ఏకోన్ముఖంగా శషభిషలు లేకుండా తెలంగాణ బిల్లుకు మద్దతు ఇచ్చిన పార్టీ బీజేపీ అని, అమలుపరచిన నాయకురాలు సుష్మా స్వరాజ్ అని హర్షం వ్యక్తం చేశారు. ఆమె తెలంగాణ చిన్నమ్మ.. ఆమెను ఎన్నటికీ తెలంగాణ సమాజం మరచిపోదన్నారు.

# నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం..

### కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం

### మాజీ మంత్రి హరీశ్‌రావు



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 14 : నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులకు, ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై శుక్రవారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో కోకాపేటలోని తన నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలో చేసే పోరాటం గురించి ఈ సమావేశంలో చర్చించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో, ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.రెండేళ్ల క్రితం 2022 ఫిబ్రవరి 21న నారాయణ్ ఖేడ్‌లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారింది. దీంతో ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు. ఆ దిశగా సంసిద్ధం కావాలని సూచించారు.



## కర్ణాటకలో ప్రారంభమైన
# కుంభమేళా

**ఈ-కబురు,మైసూరు**

ఫిబ్రవరి 14 : కర్ణాటకలో 13వ చరిత్రాత్మక కుంభమేళా ప్రారంభమైంది. మైసూరు జిల్లా టి.నరసిపురలోని కావేరి, కపిల, స్పటికా సరోవర నదులు కలిసే త్రివేణి సంగమంలో కుంభమేళా మొదలైంది. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు, సాధువులు తరలివచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లడానికి బదులుగా కర్ణాటకలో జరిగే కుంభమేళాకు హాజరుకావాలని భక్తులను కోరారు. "త్రివేణి సంగమంలో భాగమైన గంగా, యమున, సరస్వతి నదులకు ఎలాగైనా దైవత్వం, స్వచ్ఛత ఆపాదించారో కావేరి నదికి సైతం అంతే ప్రాశస్త్యం ఉందని మన పురాణాల్లో పేర్కొన్నారు.

# కుంభమేళాకు.. ఇప్పటివరకు 50 కోట్ల మంది భక్తులు!

**ఈ-కబురు,ప్రయాగ్‌రాజ్**

ఫిబ్రవరి 14 : ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని స్థాయిలో భక్తులు వస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి 50 కోట్లకు పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక లేదా సామాజిక కార్యక్రమంలో ఈ స్థాయిలో జనం పాల్గొనలేదని తెలిపింది.శుక్రవారం ఒక్కరోజే సాయంత్రం 6 గంటల వరకు 92 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని, దీంతో ఇప్పటివరకు వచ్చినవారి సంఖ్య 50 కోట్లు దాటిందని యూపీ ప్రభుత్వం వెల్లడించింది. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.

### ఆ ఒక్కరోజే 8 కోట్ల మంది..

ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా



కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం.

జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. అదే రోజు తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోగా మరో 60 మంది గాయపడిన సంగతి తెలిసిందే. మరో 12 రోజులపాటు కొనసాగనుండటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు..

కుంభమేళాకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారిపై యూపీ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. గడిచిన నెలరోజుల్లో 53 సోషల్ మీడియా అకౌంట్లపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించినట్లు యూపీ పోలీసులు వెల్లడించారు. అసత్య సమాచారం, తప్పుదోవ పట్టించే వీడియోలు వ్యాప్తి చేస్తున్న వారిని ఎప్పటికప్పుడు గుర్తించి, వారిపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు

# మోదీతో మస్క్ భేటీ.. స్పేస్ఎక్స్, టెస్లాకు లైన్‌క్లియర్?

అమెరికా పర్యటన సందర్భంగా యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తోపాటు టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ వాషింగ్టన్ డీసీలోని బ్లెయిర్ హౌస్‌లో సమావేశమయ్యారు. మోదీ ట్రంప్‌తో చర్చలకు ముందు మస్క్‌ను కలిశారు. ఈ సమావేశం ఇండియా-యునైటెడ్ స్టేట్స్ మధ్య వ్యాపార సంబంధాల భవిష్యత్తుపై ఊహాగానాలను రేకెత్తించింది.



### 7 వ్యాపార సంస్కరణలకు భారత్ మద్దతు

సమావేశం అనంతరం ఇరువురి మధ్య చర్చలు ఆసక్తికరంగా ఉన్నాయని మోదీ తెలిపారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సహా పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. వ్యాపార సంస్కరణలకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. 'కనీస ప్రభుత్వం, గరిష్ఠ పాలన(మినిమం గవర్నమెంట్, మ్యాక్సిమం గవర్నెన్స్)' అనే భావనను మోదీ హైలైట్ చేశారు. మోదీతో జరిగిన ఈ సమావేశానికి మస్క్ తన ముగ్గురు పిల్లలను వెంటపెట్టుకొని వచ్చారు. ఆ చిన్నారులతో మోదీ కాసేపు ముచ్చటించారు.

### వ్యాపార ఆసక్తులు, అవకాశాలు

ఈ సమావేశం అనంతరం మస్క్‌కు చెందిన శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సర్వీస్ స్టార్ లింక్ భారత మార్కెట్లోకి ప్రవేశించడంపై చర్చ జరుగుతుంది. ట్రాయ్ ఆంక్షల కారణంగా స్టార్ లింక్ భారత్‌లోకి ప్రవేశించడం ఆలస్యం అవుతుంది. అయితే మోదీ, మస్క్ ఇద్దరూ ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆసక్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్టార్ లింక్ లైసెన్సింగ్ సవాళ్ల పరిష్కారానికి భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇది రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారాన్ని పెంపొందించడానికి మార్గం సుగమం చేస్తుందని కొందరు అధికారులు తెలియజేస్తున్నారు. భారత మార్కెట్లోకి టెస్లా ప్రవేశం గురించి కూడా చర్చలు సాగుతున్నాయి. ఎలక్ట్రిక్ మొబిలిటీకి దేశం ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్నందున ఇండియాలోకి టెస్లా ఉత్పత్తులను తీసుకురావడానికి ఈ చర్చలు దారితీసే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### భారత్-అమెరికా సంబంధాలపై ప్రభావం

ఆవిష్కరణలు, అంతరిక్ష అన్వేషణ, కృత్రిమ మేధస్సు, సుస్థిర అభివృద్ధి వంటి రంగాల్లో భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ మధ్య సహకారానికి మోదీ-మస్క్ మధ్య జరిగిన సమావేశం తోడ్పడుతుందని భావిస్తున్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీలు, ఆంత్రప్రెన్యూర్‌షిప్, సుపరిపాలనలో సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలను కూడా ఈ చర్చల్లో ప్రస్తావించినట్లు అధికారులు చెప్పారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీ కంపెనీల అనుబంధ సంస్థలుగా ఉన్న జియోస్టార్, జియో సినిమా, డిస్నీ ం హాట్‌స్టార్లను పరస్పరం విలీనం చేస్తూ సమగ్ర స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'ను అధికారికంగా ప్రారంభించారు. ఈ విలీనంతో దేశంలోని తమ వినియోగదారులకు వినోదం, క్రీడలతోపాటు మరెన్నో ఎంటర్‌టైన్‌మెంట్ సదుపాయాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇరు సంస్థల అధికారులు తెలిపారు.

# జియో హాట్‌స్టార్ ఆవిష్కరణ.. ఇకపై ఐపీఎల్ ఫ్రీ కాదు!

### సబ్ స్క్రిప్షన్ ప్లాన్ ఇలా..

జియో హాట్ స్టార్ హైబ్రిడ్ సబ్ స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం హాలీవుడ్ సినిమాలు మినహా ప్రతి నెలా పరిమిత గంటల పాటు వినియోగదారులు కంటెంట్‌ను ఉచితంగా వీక్షించవచ్చు. అంతకుమించి వీక్షించాలంటే మాత్రం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఐపీఎల్‌ను జియో, హాట్‌స్టార్‌లు ఫ్రీగా అందించేవి. కానీ మ్యాచ్‌ను పూర్తిగా వీక్షించాలంటే మాత్రం ఇకపై ప్రీమియం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రకటనలతో కేవలం మొబైల్ మాత్రమే వీక్షించాలంటే త్రైమాసికానికి రూ. 149 నుంచి సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లు ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. యాడ్-ఫ్రీ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ త్రైమాసికానికి రూ. 499గా నిర్ణయించారు. రెండు డివైజ్‌లకు సపోర్ట్ చేసేలా రెండు సూపర్ ప్లాన్ల(యాడ్ బేస్)ను తీసుకొచ్చింది. దీనికి త్రైమాసికానికి ధర రూ. 299. ఏడాదికి రూ. 899 చెల్లించాలి. ప్రకటనలు లేకుండా కంటెంట్ వీక్షించాలంటే ఏడాది వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ. 1499గా నిర్ణయించారు.




### ప్రస్తుత వినియోగదారులపై ప్రభావం

జియో సినిమా, డిస్నీ ం హాట్‌స్టార్‌లను ప్రస్తుతం వాడుతున్న చందాదారులు జియో హాట్‌స్టార్‌కు మారుతారు. జియో సినిమా ప్రీమియం చందాదారులు తమ ప్లాన్‌ల మిగిలిన కాలవ్యవధి కోసం జియో హాట్ స్టార్ ప్రీమియంకు మైగ్రేట్ అవుతారు. డిస్నీం హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు మూడు నెలలపాటు అదే ప్లాన్‌లో కొనసాగి తర్వాత జియో హాట్‌స్టార్‌కు మారే అవకాశం ఉందని కంపెనీ తెలిపింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 50 102.15 పాయింట్లు లేదా 0.44 శాతం తగ్గి 22,929.25 వద్ద ముగిసింది. ఈ రోజు ఈ ఇండెక్స్ గరిష్టంగా 23,133.7 వద్ద, కనిష్టంగా 22,774.85 వద్ద నమోదైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 199.76 పాయింట్లు లేదా 0.26 శాతం తగ్గి 75,939.21 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ గరిష్టం 76,138.97, కనిష్టం 75,439.64 వద్ద నమోదైంది.

బ్రిటానియా, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే, ఇన్ఫోసిస్, టీసీఎస్ స్టాక్స్ టాప్ గెయినర్స్‌గా లాభాలను అందుకోగా, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్, సన్ ఫార్మా షేర్లు టాప్ లూజర్స్‌గా నష్టాలను చవిచూశాయి.

భారత్ సహా ఇతర దేశాలపై రెసీప్రోకల్ టారిఫ్‌లను విధిస్తాననే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. మధ్యాహ్న సమయంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ట్రేడయ్యాయి.

నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ శుక్రవారం అధికారికంగా 'బేర్' దశలోకి ప్రవేశించింది. ఇండెక్స్ దాని గరిష్ట స్థాయి 19,716.20 నుండి దాదాపు 22 శాతం పడిపోయింది. శుక్రవారం ఇండెక్స్ దాదాపు 4 శాతం నష్టపోయి 15,373.70 స్థాయిల వద్ద ముగిసింది. శుక్రవారం నాటి పతనం విస్తృత మార్కెట్లలో అంతటా అమ్మకాల ఒత్తిడితో జరిగింది. దీంతో మిడ్‌క్యాప్‌లు కూడా బలహీనంగా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ శుక్రవారం ట్రేడింగ్‌లో దాదాపు 2.5 శాతం నష్టపోయి 18,325.40 స్థాయిల వద్ద ముగిసింది.



# హోండా కొత్త బైక్.. ఎన్ఎక్స్200

దేశంలో అడ్వెంచర్ టూరర్ మార్కెట్ వృద్ధి చెందుతోంది. హై సెట్ బైక్‌లకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కంపెనీలు సరికొత్త లాంచ్‌లతో ముందుకువస్తున్నాయి. ఈ క్రమంలోనే హోండా కొత్త ఎన్ఎక్స్ 200 ను మార్కెట్లో లాంచ్ చేసింది. దీని ధర రూ. 1.68 లక్షలుగా (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) కంపెనీ నిర్ణయించింది. ఎన్ఎక్స్ 200 అనేది రీబ్రాండెడ్ సీబీ200ఎక్స్.

ఈ కొత్త చేరికతో హోండా భారత్‌లో విక్రయించే ఎన్ఎక్స్ శ్రేణి బైక్‌లు రెండుకు చేరతాయి. ఈ రేంజ్‌లో ఎన్ఎక్స్500ను ఇప్పటికే హోండా ఇక్కడ విక్రయిస్తోంది. భారత్‌లో ఎన్ఎక్స్‌కు మెరుగైన బ్రాండ్ రీకాల్, విలువ ఉన్న నేపథ్యంలో సీబీ200ఎక్స్‌ను ఎన్ఎక్స్200గా రీబ్రాండ్ చేయాలని హోండా నిర్ణయించినట్లు కనిపిస్తోంది.

**స్టైలింగ్ పరంగా ఎన్ఎక్స్200 కొన్ని చిన్న డిజైన్ జోడింపులు చేశారు. అయితే మొత్తంగా స్టైలింగ్‌లో పెద్దగా మార్పులు లేవు. కానీ మోటార్‌సైకిల్‌పై కొన్ని ప్రధాన ఫీచర్ అప్‌గ్రేడ్‌లు కనిపిస్తున్నాయి. అందులో డ్యూయల్-ఛానల్ ఏబీఎస్, బ్లూటూత్ ఇంటిగ్రేషన్‌తో టీఎఫ్‌టీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ప్రధానంగా ఉన్నాయి.**


ఎన్ఎక్స్200 అదే 184సీసీ సింగిల్-సిలిండర్ ఇంజిన్‌తో వచ్చింది. కానీ ఇప్పుడు ఓబీడీ2బీ కాంప్లియన్స్‌తో వచ్చింది. ఇది 17 %జూం% శక్తిని, 16.1 %అఎ% పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కాకుండా స్లిప్పర్ క్లచ్‌తో 5 స్పీడ్ గేర్‌బాక్స్‌ను ఈ బైక్‌లో జత చేశారు.

హోండా ఎన్ఎక్స్200ను కంపెనీ ప్రీమియం డీలర్‌షిప్‌ల ద్వారా విక్రయిస్తారు. ఇది మూడు రంగుల్లో లభిస్తుంది. బుకింగ్‌లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మార్చి నుండి డెలివరీలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



# లవర్స్‌డే రోజున బంగారం గిఫ్ట్ ఇస్తున్నారా? తులం ఎంతంటే..

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గ చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతున్న బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. ప్రేమికుల రోజున లవర్‌కు బంగారు ఆభరణాలు గిఫ్ట్‌గా ఇవ్వాలంటే మాత్రం ధరల విషయంగా కొంత ఆలోచించాలని సూచిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో శుక్రవారం రోజున గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం.



హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ. 79,900 (22 క్యారెట్స్), రూ. 87,160 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. గురువారం ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ. 100, రూ. 110 పెరిగింది.

చెన్నైలో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ. 100, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 110 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ. 79,900 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ. 87,160 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది.

దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ. 100 పెరిగి రూ. 80,050కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ. 110 పెరిగి రూ. 87,310 వద్దకు చేరింది.

వెండి ధరలు

# క్షమాపణ చెబితే సరిపోతుందా?..

## హీరోయిన్ అనన్య నాగళ్ల ఫైర్



టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉంది. గతేడాది పొట్టేల్, శ్రీకాకుళం షెర్లాక్ హెూల్మ్స్, డార్లింగ్ లాంటి చిత్రాలతో ఫ్యాన్స్‌ను మెప్పించింది. వరుస సినిమాలతో అభిమానులను అలరిస్తోంది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు ఓ చేదు అనుభవం ఎదురైంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఇంతకీ అదేంటో తెలుసుకుందాం.



ఓ ఈవెంట్‌కు వెళ్లాల్సిన అనన్య నాగళ్లకు ఎయిర్‌పోర్ట్‌లో ఊహించని అనుభవం ఎదురైంది. తన బ్యాగేజ్ ఆరు గంటల పాటు ఆలస్యం కావడంతో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. మీరు ఇంత సింపుల్‌గా సారీ చెప్తే సరిపోతుందా అంటూ విమానసంస్థ కస్టమర్ కేర్ వారితో ఫోన్‌లో మాట్లాడింది. మీరు ఆలస్యం చేయడం వల్ల దాదాపు 2 వేల మంది విద్యార్థులు నాకోసం వేచి ఉండాల్సి వచ్చిందని ఓ వీడియోను షేర్ చేసింది.

అనన్య తన ట్వీట్‌లో రాస్తూ..'నేను ఈరోజు ఉదయం హైదరాబాద్ నుంచి మధురైకి ఒక ఈవెంట్ కోసం వెళ్తున్నా. నా రెండు బ్యాగేజీలను చెక్ ఇన్ చేశా. కానీ వాటిలో ఒకటి 6 గంటలు ఆలస్యమైంది. నేను కస్టమర్ కేర్‌ను సంప్రదించినప్పుడు వారు సింపుల్‌గా క్షమించండి అని చెబుతున్నారు. నా బ్యాగ్‌ను తర్వాత అందుబాటులో ఉన్న విమానంలో పంపుతారట. ఇది ఆమోదయోగ్యం కాదు. మీకో రూల్, మాకో రూల్ ఎందుకు ఉన్నాయి. ప్యాసింజర్ ఒక నిమిషం ఆలస్యం అయితే.. అనుమతించలేమని మీరు చెబుతారు. ఇప్పుడేమో 6 గంటల లగేజీ ఆలస్యం జరిగింది. దీని కారణంగా దాదాపు 2000 మంది విద్యార్థులు నా కోసం వేచి ఉండాల్సి వచ్చింది. క్షమించండి అని చెప్పడం కరెక్ట్ కాదంటూ విమానయాన సంస్థ కస్టమర్ కేర్‌కు ఇచ్చిపడేసింది డార్లింగ్ బ్యూటీ'.



కాగా.. 2019లో విడుదలైన 'మల్లేశం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ, తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. ఆ తర్వాత పవన్ కల్యాణ్ చిత్రం 'వకీల్ సాబ్'తో మరింత ఫేమస్ అయింది. ఆ తర్వాత తెలుగులో పలు సూపర్ హిట్ చిత్రాలతో అభిమానులను మెప్పించింది.

## ఆర్జీవీ శిష్యుడి సినిమా..
## పోస్టర్ రిలీజ్ చేసిన 'మంగళవారం' డైరెక్టర్

మోహిత్ పెద్దాడ హీరోగా నటిస్తున్న చిత్రం నా లవ్ స్టోరీ. వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్లపై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నా లవ్ స్టోరీ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను 'మంగళవారం' చిత్ర దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ... ఈ చిత్ర




దర్శకుడు వినయ్ గోను, నేను ఆర్జీవీ గారి దగ్గర అసిస్టెంట్స్‌గా వర్క్ చేశాం.

ఈ వాలంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ను లాంచ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. పోస్టర్ చాలా కొత్తగా ఉంది. వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ.."మా పోస్టర్ లాంచ్ చేసిన అజయ్ భూపతికి ధన్యవాదాలు" అని చెప్పారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ.."ఏం మాయ చేసావే లాంటి మ్యూజిక్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను.

అలాంటి నాకు డైరెక్టర్ వినయ్ గారు ఈ సినిమా ద్వారా అవకాశమిచ్చారు. ఈ అందమైన ప్రేమ కథకు అద్భుతమైన సంగీతాన్ని అందిస్తాను. మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున ఇందులోని పాటలు అందరూ రింగ్ టోన్ పెట్టుకునేలా ఉంటాయన్న నమ్మకం ఉంది అన్నారు. మార్చి నెల మొదటి వారం నుంచి ఈ చిత్రం తొలి షెడ్యూల్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలిపారు.

## వాలంటైన్స్ డే స్పెషల్...
## భయపెడుతున్న పోస్టర్

ఇండియన్ స్క్రీన్‌పై ఇంతవరకు ఎవరూ టచ్ చేయని ఓ ప్రయోగంతో సినిమా రాబోతోంది. అసలే ఇప్పుడు యంగ్ డైరెక్టర్లు అంతా కూడా కొత్త కాన్సెప్టులతో ఆడియన్స్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. మొహాలు కనిపించకుండా ట్రైలర్‌ను కట్ చేయడం అన్నది ఎలాంటి టెక్నీషియన్‌కు అయినా కష్టమే. అలాంటి ఓ విభిన్న ప్రయోగాన్ని 'రా రాజా' టీం చేసింది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ దర్శకత్వంలో 'రా రాజా' చిత్రం తెరకెక్కింది.

ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా రా రాజా పోస్టర్ రిలీజ్ చేశారు. రోమాలు నిక్కబొడుచుకునేలా, వెన్నులో వణుకు పుట్టేలా కట్ చేసిన 'రా రాజా' ట్రైలర్‌ను ఇది వరకే అందరం చూశాం. ఒక్క యాక్టర్ ముఖం కూడా చూపించకుండా ట్రైలర్ కట్ చేసిన తీరు బాగుంది. శేఖర్ చంద్ర మ్యూజిక్, రాహుల్ శ్రీ వాత్సవ్ కెమెరా యాంగిల్స్‌తోనే అందరినీ భయపెట్టేశారు. ఇక వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ జనాల్లో మరింత ఆసక్తిని పెంచేసింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీ విడుదలకు సిద్ధంగా ఉంది.




## కోలీవుడ్ ఎంట్రీ?

కోలీవుడ్‌లో జాన్వీ కపూర్ ఎంట్రీ గురించి అప్పుడప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ జాన్వీ ఇప్పటివరకు తమిళంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా చేయలేదు. అయితే ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని, ఓ తమిళ వెబ్ సిరీస్‌లో నటించేందుకు జాన్వీ కపూర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కోలీవుడ్ సమాచారం. తమిళంలో 'కబాలి, తంగలాన్' వంటి సినిమాలను తీసిన దర్శకుడు పా. రంజిత్ ఓ తమిళ వెబ్ సిరీస్‌ను నిర్మించనున్నారు. ఈ వెబ్ సిరీస్‌లోనే జాన్వీ లీడ్ రోల్ చేయనున్నారట. తమిళ దర్శకుడు ఏ. సర్గుణం ఈ సిరీస్‌కు దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది.



## రాహుల్ రవీంద్రన్ ఇంట్లో తీవ్ర విషాదం

ప్రముఖ నటుడు రాహుల్ రవీంద్రన్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. అనారోగ్యంతో ఆయన తండ్రి రవీంద్రన్ నరసింహన్ మరణించారు. ఈ విషాద వార్తను సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. కష్టపడి నిజాయితీగా మంచి జీవితాన్ని గడిపిన నీ జ్ఞాపకాలు ఎ□ప్పటికీ నాలో బతికే ఉంటాయి నాన్న అంటూ రాహుల్ రవీంద్రన్ ఎమోషనల్ నోట్ రాసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు రాహుల్ తండ్రికి సంతాపం తెలియజేస్తున్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని రాహుల్ రవీంద్రన్‌కు అండగా నిలుస్తున్నారు.



ఈ విషాద సమయంలో తాను దర్శకత్వం వహించిన చి.ల.సౌ చిత్రాన్ని గుర్తు చేసుకున్నారు. 'చి లా సౌ చిత్రానికి నేను ఓ లైన్ రాశాను..అది ఇప్పుడు చాలా భిన్నంగా అనిపిస్తోంది.. నాన్న ఉన్నారులే.. □అన్ని చూస్కుంటారు.. అనే మాటకి విలువ నాన్నను కోల్పోయిన వారికి మాత్రమే తెలుస్తుంది'.. నాకు ఈరోజు అర్థమైంది. నాన్న లేని లోటు ఎ□ప్పటికీ పూడ్చలేనిది.. మాటల్లో వివరించలేని భావాలను మనకు అందిస్తుంది.. థ్యాంక్యూ నాన్న.. ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటా' అని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

# ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ కోసం భారత్, శ్రీలంక జట్ల ప్రకటన



ఫిబ్రవరి 22 నుంచి భారత్‌లో జరుగనున్న ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ అరంభ ఎడిషన్ (2025) కోసం భారత్ , శ్రీలంక జట్లను ఇవాళ (ఫిబ్రవరి 14) ప్రకటించారు. ఈ టోర్నీలో భారత మాస్టర్స్ జట్టుకు సచిన్ టెండూల్కర్ నాయకత్వం వహించనుండగా.. శ్రీలంక మాస్టర్స్‌కు కుమార సంగక్కర సారధిగా ఉంటాడు.

భారత మాస్టర్స్ జట్టులో సచిన్‌తో పాటు యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, అంబటి రాయుడు తదితర మాజీ స్టార్ ఆటగాళ్లు పాల్గొననున్నారు. శ్రీలంక మాస్టర్స్ జట్టులో సంగక్కర, కలువితరణ, ఉపుల్ తరంగ తదితర స్టార్లు పాల్గొంటున్నారు.

ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు చెందిన మాజీలు, దిగ్గజాలు ఈ టోర్నీలో పాల్గొంటారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్ జట్లను ప్రకటించాల్సి ఉంది. వెస్టిండీస్‌కు బ్రియాన్ లారా, ఆస్ట్రేలియాకు షేన్ వాట్సన్, సౌతాఫ్రికాకు జాక్ కల్లిస్, ఇంగ్లండ్‌కు ఇయాన్ మోర్గాన్ సారథ్యం వహించనున్నారు.

ఈ టోర్నీలో వెస్టిండీస్ తరఫున క్రిస్ గేల్, సౌతాఫ్రికా తరఫున మఖాయ ఎన్తిని, ఇంగ్లండ్ తరఫున మాంటి పనేసర్ లాంటి మాజీ స్టార్లు పాల్గొంటున్నారు. ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ మొత్తం మూడు వేదికల్లో నిర్వహించబడుతుంది. మొదటి ఐదు మ్యాచ్‌లు నవీ ముంబైలో జరుగనుండగా.. ఆతర్వాతి ఆరు మ్యాచ్‌లకు రాజ్‌కోట్ వేదిక కానుంది. చివరి ఏడు మ్యాచ్‌లతో పాటు నాకౌట్ మ్యాచ్‌లు రాయ్‌పూర్‌లో జరుగనున్నాయి.

ఈ టోర్నీలోని మ్యాచ్‌లన్నీ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ అవుతాయి. కలర్స్ సినీప్లెక్స్ (%హె�ణ �డ ఎణ%), కలర్స్ సినీప్లెక్స్ సూపర్‌హిట్స్‌లో ప్రత్యక్ష ప్రసారమవుతాయి. మ్యాచ్‌లన్నీ రాత్రి 7:30 గంటలకు మొదలవుతాయి. టోర్నీ తొలి మ్యాచ్‌లో శ్రీలంక.. భారత జట్టుతో తలపడుతుంది.

ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో భారత మాస్టర్స్ జట్టు: సచిన్ టెండూల్కర్ (కెప్టెన్), యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, అంబటి రాయుడు, రాహుల్ శర్మ, షాబాజ్ నదీమ్, నమన్ ఓఝా (వికెట్‌కీపర్), స్టువర్ట్ బిన్నీ, వినయ్ కుమార్, ధవల్ కులకర్ణి, పవన్ నేగి, గురుకీరత్ మాన్, అభిమన్యు మిథున్

శ్రీలంక మాస్టర్స్ జట్టు: కుమార సంగక్కర (కెప్టెన్), రొమేశ్ కలువితరణ (వికెట్‌కీపర్), అషాన్ ప్రియరంజన్, ఉపుల్ తరంగ, లహీరు తిరుమన్నే, చింతక జయసింఘే, సీక్కుగే ప్రసన్న, జీవన్ మెండిస్, ఇసురు ఉడాన, దిల్‌రువన్ పెరీరా, చతురంగ డిసిల్వ, సురంగ లక్మల్, నువాన్ ప్రదీప్, దమ్మిక ప్రసాద్, అసేల గణరత్నే'

# గార్డ్‌నర్ సిక్సర్ల సునామీ..

## ఆర్సీబీ ముందు భారీ లక్ష్యం



గార్డ్‌నర్ 37 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఫలితంగా గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. గుజరాత్ ఇన్నింగ్స్‌లో డియాండ్ర డొట్టిన్ కూడా సుడిగాల ఇన్నింగ్స్ ఆడింది. డొట్టిన్ 13 బంతుల్లో 3 ఫోర్లు,సిక్సర్ సాయంతో 25 పరుగులు చేసింది

మహిళల ఐపీఎల్ మూడో సీజన్ ఇవాళ (ఫిబ్రవరి 14) ఘనంగా ప్రారంభమైంది. లీగ్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%), గత రెండు సీజన్లుగా పేలవ ప్రదర్శన (టేబుల్ లాస్ట్) కనబర్చిన గుజరాజ్ జెయింట్స్ (%++%) తలపడుతున్నాయి. వడోదరలోని కొటాంబి స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది.

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకోకపోవడం తప్పని ఆర్సీబీకి ఇన్నింగ్స్ మధ్యలో అర్థమైంది. మాజీ కెప్టెన్, ఓపెనర్ బెత్ మూనీ అర్ధ సెంచరీతో రాణించి జెయింట్స్ ఇన్నింగ్స్‌కు మంచి పునాది వేసింది. మూనీ 42 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 56 పరుగులు చేసి ఔటైంది. మరో ఓపెనర్ లారా వోల్వార్డ్ 10 బంతుల్లో బౌండరీ సాయంతో కేవలం 6 పరుగులకే నిష్క్రమించి నిరాశపర్చింది.

వన్‌డౌన్‌లో వచ్చిన దయాలన్ హేమలత 9 బంతుల్లో 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాట పట్టింది. అనంతరం బరిలోకి దిగిన ఈ సీజన్ కొత్త కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ ఆకాశమే హద్దుగా చెలరేగింది.

గార్డ్‌నర్ 37 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఫలితంగా గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. గుజరాత్ ఇన్నింగ్స్‌లో డియాంఢ్ర డొట్టిన్ కూడా సుడిగాల ఇన్నింగ్స్ ఆడింది. డొట్టిన్ 13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్ సాయంతో 25 పరుగులు చేసింది.

ఆఖర్లో సిమ్రన్ షేక్, హర్లీన్ డియోల్ కూడా బ్యాట్ ఝులిపించారు. సిమ్రన్ 11 బంతుల్లో బౌండరీ, సిక్సర్ సాయంతో 11 పరుగులు.. హర్లీన్ 4 బంతుల్లో 2 బౌండరీల సాయంతో 9 పరుగులు (నాటౌట్) చేశారు. ఇన్నింగ్స్ 18, 19 ఓవర్లలో గార్డ్‌నర్, సిమ్రన్ చెలరేగి పోయారు. ఈ రెండు ఓవర్లలో గార్డ్‌నర్ ఏకంగా నాలుగు సిక్సర్లు బాదింది. సిమ్రన్ బౌండరీ, సిక్సర్‌తో చెలరేగింది. ఫలితంగా 40 పరుగులు వచ్చాయి.

ఆతర్వాత 2023 సీజన్‌లో గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 22 బంతుల్లో అర్ధ సెంచరీ చేసింది. ఈమె తర్వాత గ్రేస్ హ్యారిస్ (యూపీ), కిరణ్ నవ్‌గిరే (యూపీ), ఇవాళ గార్డ్‌నర్ 25 బంతుల్లో హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు.

### 25 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన గార్డ్‌నర్

ఈ మ్యాచ్‌లో గార్డ్‌నర్ కేవలం 25 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. తద్వారా లీగ్ చరిత్రలో నాలుగో వేగవంతమైన హాఫ్ సెంచరీని నమోదు చేసింది. డబ్ల్యూపీఎల్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టి రికార్డు గుజరాత్‌కే చెందిన సోఫీ డంక్లీ పేరిట ఉంది. డంక్లీ 2023 సీజన్‌లో ఆర్సీబీపై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసింది. లీగ్‌లో రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డు ఢిల్లీకి చెందిన షఫాలీ వర్మ పేరిట ఉంది. షఫాలీ 2023 సీజన్‌లో గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసింది.



సిక్సర్ల సునామీ

ఈ మ్యాచ్‌లో గార్డ్‌నర్ సిక్సర్ల సునామీ సృష్టించింది. గార్డ్‌నర్ ఆ బౌలర్, ఈ బౌలర్ అన్న తేడా లేకుండా అందరిపై విరుచుకుపడింది. ఈ మ్యాచ్‌లో ఆమె ఏకంగా 8 సిక్సర్లు బాదింది. లీగ్ చరిత్రలో ఓ ఇన్నింగ్స్‌లో ఓ బ్యాటర్ కొట్టిన అత్యధిక సిక్సర్లు ఇవే. 2023 సీజన్‌లో సోఫీ డివైన్ కూడా గుజరాత్‌పై 8 సిక్సర్లు కొట్టింది.

# క్వార్టర్ ఫైనల్లో రిత్విక్ జోడీ



డెల్‌రే బీచ్ ఓపెన్ ఏటీపీ%-%250 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ పురుషుల డబుల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఈ టోర్నీ జరుగుతోంది. గురువారం జరిగిన తొలి రౌండ్‌లో రిత్విక్ చౌదరీ (భారత్)%-%నికోలస్ బారింటోస్ (కొలంబియా) ద్వయం 7%-6 (7/4), 7-%6 (7/5)తో రొంబోలి%-%జొర్మాన్ (బ్రెజిల్) జంటపై గెలిచింది.

1 గంట 40 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్%-%బారింటోస్ జోడీ మూడు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. రెండు జోడీలు తమ సర్వీస్‌ను ఒక్కోసారి కోల్పోయాయి. రెండు సెట్‌లలో టైబ్రేక్‌లో రిత్విక్%-%బారింటోస్ ద్వయం పైచేయి సాధించింది.

ఇదే టోర్నీలో ఆడుతున్న శ్రీరామ్ బాలాజీ (భారత్)%-%మిగెల్ రేయస్ వరేలా (మెక్సికో) జంట కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో నాలుగో సీడ్ బాలాజీ%-%వరేలా ద్వయం 3%-6, 6-2, 10-%4తో లెర్నర్ టియెన్%-%ఈథన్ క్విన్ (అమెరికా) జంటపై గెలిచింది.

# భారత్ x జపాన్

## సెమీఫైనల్ బెర్త్ కోసం ఇరు జట్ల పోరు

## గెలిచిన జట్టుకు కాంస్యం ఖాయం

## చివరి లీగ్ మ్యాచ్‌లో దక్షిణ కొరియా చేతిలో టీమిండియా ఓటమి



ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని నిలబెట్టుకునేందుకు విజయం దూరంలో నిలిచింది. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో జపాన్ జట్టుతో భారత్ తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సెమీఫైనల్లోకి ప్రవేశించి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంటుంది. గురువారం జరిగిన గ్రూప్ 'డి' చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 2%-%3తో దక్షిణ కొరియా జట్టు చేతిలో పోరాడి ఓడిపోయింది.

తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిల%-%తనీషా క్రాస్టో ద్వయం 21%-11, 12-21, 15-%21తో కి డాంగ్ జు%-%జియోంగ్ నా యున్ (కొరియా) జంట చేతిలో ఓడిపోయింది. రెండో మ్యాచ్‌లో మాళవిక బన్సోద్ 9%-21, 10-%21తో సిమ్ యు జిన్ చేతిలో పరాజయం పాలైంది. దాంతో భారత్ 0%-%2తో వెనుకబడింది. మూడో మ్యాచ్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్ 17%-21, 21-18, 21-%19తో చో జియోన్‌యోప్‌పై గెలుపొందాడు.

నాలుగో మ్యాచ్‌లో పుల్లెల గాయత్రి%-%ట్రెసా జాలీ ద్వయం 19%-21, 21-16, 21-%11తో కిమ్ ఇన్ జి%-%కిమ్ యు జుంగ్ జంటను ఓడించడంతో స్కోరు 2%-%2తో సమమైంది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌లో సాత్విక్ సాయిరాజ్%-%అర్జున్ జంట 14%-21, 21-%23తో జిన్ యోంగ్%-%నా సుంగ్ సెయోంగ్ జోడీ చేతిలో ఓడిపోవడంతో భారత ఓటమి ఖరారైంది.